# మోషే మరియు పాత నిబంధన ధర్మశాస్త్రం

## పంచగ్రంథము భాగము 3: నిర్గమకాండము, ఇవ్వబడిన ధర్మశాస్త్రము

పిల్లలకు బోధించేవారు P2b3 పాఠం చదవాలి.

**ప్రార్థన :** "దేవా! ప్రాచీన ఇశ్రాయేలీయులకు నీవిచ్చిన ఆజ్ఞల ఉద్దేశ్యాన్ని నేటి దినాలకు అన్వయించుకొని అర్థంచేసుకోవడానికి సహాయం చేయి."

**1. మీ హృదయాన్ని మరియు మనస్సును దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి.**

**నిర్గమ.19వ** అధ్యాయం చదవండి పాతనిబంధన ధర్మశాస్త్రానికి గుండెకాయ మరియు పునాది అయిన పది ఆజ్ఞలను స్వీకరించడానికి తన ప్రజలను దేవుడు ఎలా సిద్ధపర్చాడో చూడండి.



**పది ఆజ్ఞలు**

నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు.

విగ్రహారాధన చేయకూడదు.

దేవుని నామాన్ని వృధాగా ఉచ్చరించకూడదు.

ఏడవ దినాన్ని విశ్రాంతి దినముగా ఆచరించాలి.

నీ తల్లితండ్రులను సన్మానించాలి.

నరహత్య చేయవద్దు.

వ్యభిచారం చేయవద్దు.

దొంగిలించవద్దు.

అబద్ధసాక్ష్యం పలుకవద్దు.

ఇతరుల ఆస్తిని ఆశించవద్దు.

**నిర్గమ 20:1-17లో** పది ఆజ్ఞలు పూర్తిగా వివరించబడ్డాయి. దానినే పాతనిబంధన ధర్మశాస్త్రం లేక నిబంధన అని కూడ అంటారు.

**పది ఆజ్ఞలను గూర్చిన చారిత్రాత్మక సత్యాలు :**

- దేవుడు ఇశ్రాయేలీయులను అద్భుతరీతిగా ఐగుప్తీయుల దాస్యము నుండి విడిపించి ఎర్రసముద్రము గుండా దారిచేసి బయటికి తేగానే వారికి పది ఆజ్ఞలనిచ్చాడు. ఆయన కృప ద్వారా చేసిన ఈ మహాగొప్ప అద్భుతకార్యానికై వారు ఆయనకు విధేయులై ఉండాల్సిన అవసరం ఉంది. (నిర్గమ 20:2)
- ధర్మశాస్త్రంలో పది ఆజ్ఞలతో సహా 612 ఇతర శాసనాలు కూడా ఉన్నాయి. దేవుడు తన ప్రజలు కొన్ని ఆజ్ఞలను పాటించకపోయినా తీవ్రంగా పరిగణించలేదు. అవేవంటే, యెరూషలేములోనే దేవుని ఆరాధించడం, సబ్బాతుదినాన

పనిచేసిన వారిని సంహరించడం సబ్బాతు సంవత్సరంలో భూమిని సాగుచేయడం, జంతు అర్పణలు మొదలగునవి. పాతనిబంధనలోని కొన్ని ఆజ్ఞలు మాత్రమే నూతన నిబంధనలో అవసరమయ్యాయి. రెండు నిబంధనలలోని ప్రాముఖ్యమైన ఆజ్ఞ ప్రేమ. (ద్వితి 6:4–5) విశ్వాసులు విధిగా కొన్ని రోజులను ప్రత్యేకంగా ఆచరించాలనీ మరియు దేవుడు ఆమోదించిన ఆహారం మాత్రమే భుజించాలనీ చెప్పిన వారిని అపొస్తలుడైన పౌలు తీవ్రంగా మందలించాడు. (గలతీ 3:1–3; 4:9–11; కొలస్సి 2:16–17)

- తన మామ అయిన ఇత్రో సలహా ప్రకారం దేవుని ప్రజలకు న్యాయం చెప్పడానికి మోషే న్యాయాధిపతులను నియమించాడు. ఈ న్యాయాధిపతులు దేవుని ఆజ్ఞలను క్షుణ్ణంగా తెల్సుకున్నవారై ఉండాలి. (నిర్గమ.18:24–25) ఒకసారి ఇశ్రాయేలీయులు అటూఇటూ తిరుగుతూ ఒక పర్వతం దిగువ భాగాన బసచేశారు. దేవుడు ఆ పర్వతాన్ని ఎక్కకూడదనీ ఎక్కితే చస్తారని చెప్పాడు. తర్వాతి కాలంలో ఆ పర్వతం సీనాయి పర్వతంగా పిలువబడింది. (నిర్గమ.19:2–5) మోషే ఒక్కడే సీనాయి పర్వతం ఎక్కడానికి అనుమతించబడ్డాడు. గొప్ప ఉరుములు, మెరుపులు మరియు దట్టమైన పొగతో దేవుడు ఆ పర్వతంపైకి దిగి వచ్చాడు. అప్పుడు ఆ పర్వతం తీవ్రంగా కంపించింది (నిర్గమ.19:16–20) అక్కడ రాతి పలకలపై చెక్కబడిన పది ఆజ్ఞలను దేవుడు మోషేకు ఇచ్చాడు. (నిర్గమ.24:12)
- పాతనిబంధనలోని తొమ్మిది ఆజ్ఞలు క్రైస్తవ విశ్వాసులకు అవసరమని నూతన నిబంధన సూచిస్తుంది. ఏడవ రోజు విశ్రాంతి దినంగా ఆచారించవల్సిన అవసరం క్రైస్తవులకు ఇప్పుడు లేదు. ఆది క్రైస్తవ సంఘాలు వారంలోని మొదటిరోజున ఆరాధన జరుపుకోవడం ఆరంభిచారు. (అ.పొ. 20:7) దేవుడు సబ్బాతును ఇంకొక రోజుకు మార్చలేదు. కాని తన ప్రజలకు కలుగజేస్తానన్న విశ్రాంతిని నిర్వచించే విధానంలో నిబంధనను మార్చుచేసాడు. (హెబ్రీ 4:3–12) కొన్ని సంఘాలు ఇంకా సబ్బాతును పూర్తి విశ్రాంతి దినంగా పాటిస్తున్నాయి.
- ఇతర పాతనిబంధన ఆజ్ఞలవలె ఏడవ రోజు విశ్రాంతి దినంగా ఆచరించాలన్న ఆజ్ఞ కూడా తాత్కాలిక మరియు భౌతిక సృష్టిపైన కేంద్రీకృతం అయ్యింది. ఎందుకంటే దేవుడు సృష్టిని ముగించి ఏడవ రోజున విశ్రమించాడు (నిర్గమ 22:11).
- వారంలోని మొదటి రోజున యేసు మరణం నుండి తిరిగిలేచాడు కాబట్టి వారంలో మొదటిరోజు నూతన నిబంధన ప్రకారం నూతన ఆధ్యాత్మిక సృష్టి పైన కేంద్రీకృతమయ్యింది. పైగా ఇది పాతనిబంధనకు బదులుగా ఇవ్వబడింది. క్రైస్తవులు ఎప్పుడైతే నూతనంగా పరిశుద్ధాత్మ ద్వారా తిరిగి జన్మిస్తారో అప్పుడువారు నూతనమైన నిత్యసృష్టిలో భాగస్తులౌతారు. (యిర్మియా 31:31–34; 2 కొరింథి 5:17)
- దేవుడు పాతనిబంధన ధర్మశాస్త్రానికి బదులుగా కృపాసహితమై నూతన నిబంధన చేసాడు. యేసు నూతన నిబంధనను తన రక్తం ద్వారా ప్రవేశపెట్టాడు. గనుక విశ్వాసులు పాటించాల్సిన (యాకోబు 1:14) విశ్వాస నియమం (రోమా 3:27–29) ప్రేమ నియమమని (గలతీ 5:14) మరియు ఆత్మ యొక్క నియమమని(రోమ 8:24) పిలువబడుతుంది. నిత్యమైన మరియు మహిమాన్వితమైన "పరిశుద్ధాత్మ పరిచర్య" పురాతనమైన "మరణ పరిచర్య"కు బదులుగా ఇవ్వబడింది. ఆ విధంగా ఆ పాతశాసనం కనుమరుగయ్యింది. (1 కొరింది 3:7–11)
- పాతనిబంధన ధర్మశాస్త్రం మరణాన్ని తెస్తుంది. ఎందుకంటే ఎవ్వరూ ఆ ఆజ్ఞలను పాటించలేరు గనుక. దాని ఉద్దేశం మూడు అంచెలుగా ఉంది.

  1) పెద్దలు జ్ఞానయుక్తంగా తీర్పు తీర్చగలుగునట్లు అది పౌర మరియు సైనిక విధులను ప్రాచీన ఇశ్రాయేలీయులకు నిర్దేశించింది.

  2) పాప మంటే ఏమిటో తెలియజేస్తుంది (రోమా 3:19–20)

  3) వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మనమీద ఋణముగా నుండి మరియు మన మరణమునకు కారణమైన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసిన క్రీస్తు నొద్దకు పాపులను నడిపించడానికి

మరియు రాబోయే మంచి విషయాలకు మార్గదర్శిగా లేదా ఒక ఛాయగా అది పనిచేస్తుంది. (గలతీ 3:24–25; కొలస్సి 2:14–17)

**నిర్గమ కాండం 32వ అధ్యాయం చదవండి.** దేవుడు మోషేకు ఆజ్ఞలను ఏ విధంగా ఇచ్చాడో మరొక వివరణ దానిలో ఉంది. క్రింది విషయాలు కనుగొనండి.

- దేవుడు ఇశ్రాయేలీయులపై ఎందుకు ఆగ్రహించాడు.
- విగ్రహారాధికులను నాశనం చేయాలన్న తన ఆలోచనను దేవుడెందుకు మార్చుకున్నాడు.
- తన కోపాన్ని బట్టి మోషే పది ఆజ్ఞలున్న రాతి పలకల విషయంలో చేసిన అవివేకమైన పని ఏమిటి?

**2. వ్రాత మూలమైన ఆజ్ఞలతో కాకుండా పరిశుద్ధాత్మచేత నడిపించబడడానికి విశ్వాసులు ఒకరికొకరు సహాయకరంగా చేయగల్గిన కార్యక్రమాలను వారమంతటి కొరకు రూపొందించుకొండి.**

ఎవరైనా విశ్వాసులు పాతనిబంధన ఆజ్ఞలతో తికమక పడితే వారిని దర్శించి ఈ అధ్యాయంలోని సత్యాలను వారికి వివరించాలి. క్రైస్తవులు ఇప్పుడు కృపా సంబంధమైన నూతన నిబంధన క్రింద జీవిస్తున్నారని తెలియజేయండి. క్రైస్తవుల జీవితాలు వ్రాతమూలకమైన ఆజ్ఞలతో నియంత్రించబడవు. మనం ప్రేమ నియమానికి లోబడతాం గనుక, పరిశుద్ధాత్ముడు స్వతంత్ర నియమం ద్వారా క్రైస్తవులను నడిపిస్తాడు.

ఒకవేళ విశ్వాసులు ఇంకా పాతనిబంధన విధులను పాటిస్తుంటే, శాసన సంబంధమైన బంధకంలో ఉంటే, వారి విడుదలకు ప్రార్థించండి. రోమా 6:14వ వచనం కంఠస్థం చేయడానికి సహాయం చేయండి. "మీరు కృపకేగాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము మీమీద ప్రభుత్వము చేయదు"

విశ్వాసులు ప్రేమతో యేసు ఆజ్ఞలకు లోబడడానికి బదులుగా ధర్మశాస్త్రానికి సంబంధించిన విధులు పాటిస్తుంటే వారికొరకు కొలస్సి 2:16–17 వచనాలు చదవండి.

"కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ, అమావాస్య, విశ్రాంతి దినము అనువాటి విషయంలోనైనను, మీకు తీర్పు తీర్చునెవరికిని అవకాశమియ్యకుడి. ఇవి రాబోవు వాటి ఛాయయేగాని నిజస్వరూపము క్రీస్తులో ఉన్నది".

**3. ఆరాధన సమయం కొరకు మీ జతపనివారితో కలిసి కార్యక్రమాన్ని రూపొందించండి.**

ప్రస్తుత అవసరాలకు మరియు స్థానిక సంప్రదాయాలకు అనుగుణంగా కార్యక్రమాలను ఎన్నుకొండి.

దేవుడు ఇశ్రాయేలీయులకు పది ఆజ్ఞలనెలా ఇచ్చాడో మరియు పాపం చేసిన వారిని వదిలిపెట్టమని మోషే దేవున్ని ఏ విధంగా బ్రతిమిలాడాడో తెలియజేయండి.

పాత నిబంధన శాసనాల చారిత్రాత్మక సత్యాలను వివరించండి (మొదటి భాగం)

పాతనిబంధనకు బదులుగా క్రొత్తనిబంధన ఎలా దేవుడు ఇచ్చెనో వివరించుము (భాగము 1 పైన).

పిల్లలు తయారుచేసిన నాటిక, పద్యము మరియు ప్రశ్నలు మొదలైన వాటిని ప్రదర్శించనీయండి.

**వివరించండి :** దేవుడు పాత నిబంధన స్థానంలో కృపాసహితమైన నూతన నిబంధనను ఏ విధంగా ఇచ్చాడో వివరించండి.

జతపనివారితో కల్సి రూపొందించిన కార్యక్రమాలను పాతనిబంధన ఆజ్ఞలతో కుస్తీపడుతున్న వారిని దర్శించి వారికి వివరించండి.

**కంఠస్థం చేయండి :** యోహాను 1:17 "ధర్మశాస్త్రము మోషే ద్వారా ఇవ్వబడింది. కాని కృపయు సత్యమును యేసు క్రీస్తు ద్వారా ఇవ్వబడినవి"

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి కొలస్సీ 2:13–14 చదవండి. యేసు రక్తము మనలను మరణ శాసనం యొక్క శాపం నుండి విముక్తుల్ని చేస్తుంది. అంతేకాక ఆయన అర్పించిన రక్తబలిని మనం ఆచరించేలా చేస్తుందని వివరించండి.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా ఏర్పడి ఒకరికొరకొకరు సహాయం చేసుకొని ప్రార్థించండి. పాతనిబంధన ఆజ్ఞలు పాటించడానికి శ్రమి స్తున్న వారికి సహాయం చేయదగు కార్యక్రమాలు ఖరారు చేసి, పాతనిబంధన నియమాలు నూతన నిబంధన విశ్వాసులకు అవసరంలేదని వివరించండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net